శ్రీరస్తు.

శ్రీప్రసన్నరాఘవపరబ్రహ్మణేనమః

సరససంగీత సాహిత్య విద్యా ప్రావీణ్యులును

భాగవతాగ్రగణ్యులు నగు

బో - మూర్తినాయనివారి జ్యేష్ఠపుత్రులైన

బో - సుబ్బన్నదాసాఖ్య కవివర్యునిచే రచియింపఁబడిన

శ్రీకేశవాది ద్వాదశనామ సంకీర్తనలు.

శ్రీమాన్, సింగరాచార్య - శ్రీనివాసాచార్య వర్య

చరణ కమల సంబంధులును

కవితానాటక విధాన శ్రీసుబ్బన్నదాస

ప్రియ ప్రథమశిష్యులును

సంగీతస్వర ప్రస్తార సాగర గ్రంథకర్తయును

భగవత్కథా సంచరితులును, శ్రీహరికథకులుండగు

శమాదిగుణయుత సామాన్య జన సరసన నామాంకిత

కావేరిపాక - రామానుజదాసులవారివలన పరిష్కరింపబడి

బో - బాబయ్యనాయనివారివలన

కేశ - సుబ్రాయలనాయనిగారిచే,

శ్రీలక్ష్మీనారాయణ అండు కంపెని.

అ - రెంగలినాయకన్ వీరిలవల్ల,

ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

కాపిరైట్.] ౧౯౧౪ సం. [వెల ౬ అణాలు.

3826

1971

Kesavadi Chaturvedi

Naye Kitab

శ్రీరస్తు.

శ్రీప్రసన్నరాఘవపరబ్రహ్మణే నమః

సరససంగీత సాహిత్య విద్యా ప్రావీణ్యులును

భాగవతాగ్రగణ్యులు నగు

బ్రో - మూర్తినాయనివారి జ్యేష్ఠపుత్రులైన

బ్రో - సుదర్శనదాసాఖ్య కవివర్యునిచే రచియింపఁబడిన

శ్రీకేశవాది చతుర్వింశతినామ సంకీర్తనలు.

శ్రీమాన్, ఈచంబాడి - శ్రీనివాసాచార్య వర్య

చరణ కమల సంబంధుండును

కవితాగాన నిధాన శ్రీసుదర్శనదాస

ప్రియ ప్రథమశిష్యుండును

సంగీతస్వర ప్రస్తారసాగర గ్రంథకర్తయును

భరతకళా సంభరితుండును, శ్రీహరికథికుండగు

కామాదిగుణయుత సామాన్య జన నిరసన నామాంకిత

కావేరిపాకం - రామానుజదాసులవారివలన సరిచూడఁబడి

బ్రో - బాబయ్యనాయనివారివలన

కేశా - సుబ్రాయలునాయుడుగారిచే,

శ్రీలక్ష్మీనారాయణ అచ్చు కంపెని.

ఆ - వేంబిలినాయకర్ వీరలవల్ల,

ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

రిజిష్టర్ కాపిరైట్.] ౧౯౧౪ సం. [వెల ౬ అణాలు.



శ్రీరస్తు.

విషయసూచిక.

శ్రీరస్తు.

శ్రీమతే రామానుజాయనమః.

శ్రీకేశవాది చతుర్వింశతినామ సంకీర్తనలు.

తనియలు.

శ్లో॥ శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్ ।
యతీంద్రప్రణవం వందే రమ్యజామాతరం మునిమ్ ॥
లక్ష్మీనాథసమారంభాం నాథయామునమధ్యమామ్ ।
అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరామ్ ॥

ఉ॥ శ్రీరఘురాముపాదసరసీరుహ మున్మదినిల్పి నారసీ ।
సారసనేత్రి నొల్చి వరసత్కృత ఘోషవనాంత లక్ష్మణున్ ।
నారసి సన్నుతించి యతిశేఖరు రాముని భక్తి నైగమం ।
ధీరుల రంజకేసు గురు ప్రేమను గొల్చెద నిష్టసిద్ధికిన్ ।

క॥ ఏకాగ్రత నామములన్ బ్రేమను కేశవాదిబహుయుగ సంకీర్తన పుణ్యాలకున్ ।
అధికమ్మగు నామములై వారిజగుణధాముని గొల్తును యమభక్తిన్ ॥

కేశవాయనమః - అనుటకు తాత్పర్యము.

శ్లో॥ కశ్చ బ్రహ్మేతి నామోక్త ఈశోహం సర్వదేహినామ్ ।
ఆవాం తవాంగసంభూతౌ తస్మాత్కేశవనామవాన్ ॥

అర్థ॥ శ్రీమహాభారత శ్లోక ప్రకారము బ్రహ్మరుద్రేంద్రాదులు మొదలుగాగల చరాచరాత్మక ప్రపంచము శ్రీహరియందుండి జనించి వహింపబడుచున్నది గనుక కేశవుఁడను నామముగలిగెను.

ఇందుకు సూత్రము- కశ్చ ఈశశ్చ యస్మాదితి కేశవః। సూత్రముతే సంక్షిప్తమితి కేచిత్ కేశవః॥ సూ॥ శోభనాః, కేశాః, యస్యసః॥ అను మరియొక సూత్రప్రకారము సుందరములు శోభనములును మంచి తల వెండ్రుకలు గలవాఁడగుటచే కేశవుఁడాయెను.

సూ॥ కేశీనమసురం హతవానితియును వేరొక సూత్రప్రకారము కేశియను నసురునిఁ జంపిన హేతువలన కేశవుఁడనఁ జనియెను.

శ్రీ కేశవనామ సంకీర్తనలు.

శ్రీ కేశవాదినామ శ్లోకములు.

శ్లో॥ శ్రీమత్కేశవనామంచ శ్రీమన్నారాయణ స్తథా।
మాధవాంకితగోవింద విష్ణునామసదాస్మరేత్॥ ౧.
మధుసూదనశబ్దోక్త్యా త్రివిక్రమ పదంభజే।
వామనాయనమోనిత్యం శ్రీధరాయనమస్తుతే॥ ౨.
హృషీకేశాయనమవే పద్మనాభ పదాశ్రయః।
దామోదరాయ గోపాల సంకర్షణానుపాలక॥ ౩.
వాసుదేవాయనమవే ప్రద్యుమ్న సర్వకారణా।
అనిరుద్ధమహాతేజా పురుషోత్తం సదాభజే॥ ౪.
అధోక్షజకృపామూర్తే నారసింహాహరేనమః।
అచ్యుతాయ పరబ్రహ్మ జనార్దనస్మరాంతథా॥ ౫.
ఉపేంద్రసురసేవ్యాయ హరిన్నామ సదాజపమ్।
కృష్ణనామాంతి సంపూర్ణం చతుర్వింశతి స్తోత్రయే॥ ౬.



శ్రీరస్తు.







శ్రీకేశవనామసంకీర్తనలు.

౧. శ్రీకేశవాయనమః.

క॥ కేశవనీనామముమది । వాసిగ బఠియించుమనుష్యవరయోధులకున్ ।
గోసములంటవుగినవన । రాశిశయన సుప్రకాశ రాయపురీశా॥

శహానరాగము - ఝంపతాళము.

పల్లవి.

శరణు కేశవరాయ - శరణుభక్తసహాయ

అనుపల్లవి.

శరణుశ్రీదైవరాయ - శరణుమునిధ్యేయా। శరణు-శరణు॥

చరణములు.

శరణుపల్లవపాద - శరణువేణువినోద -
శరణులక్ష్మీనాథ - శరణునిత్యామోద। శరణు-శరణు॥
శరణుహాటకచేల - శరణు ఆగమమూల -
శరణుసద్గుణశీల - శరణుసురపాల॥ శరణు-శరణు॥
శరణుదోషవినాశ - శరణుమంజుళభాష -
శరణురాయపురీశ - శరణుసుప్రకాశ॥ శరణు-శరణు॥

౨. శ్రీమన్నారాయణాయనమః. తాత్పర్యము.

సూ॥ నరాశ్శబ్దాః। అయంతే నిర్గచ్ఛంతే। యస్మాత్సనారాయణః॥ నారాయణాదయ్యాః, అనారాయణాః, అనారాయణో భవతీతినారాయణః, శబ్దగమ్యమిత్యర్థః॥ ఎవనివలన శబ్దములు బైలువెళ్లుచున్నవో, అతడు, నారాయణుడు నారాయణులుగానాను అనారాయణులను అనారాయణులనుగాని నాప

నారాయణుఁడు అనగా శబ్దగమ్యుఁడనుట, నారాయణః, సూ॥ నరస్యే దంనారం అవతారేషునారం వపురయత ఇతి నారాయణః, తా. నర సంబంధమైన శరీరము నారము అవతారములయందు నరశరీరముల బొందువాఁడు సూ॥ అయగితే, నారా, ఆపః, అయనం, స్థానం, యస్య సహ॥ నారమనగా జలము దానిస్థానముగాఁ గలవాఁడు సూ॥ సరిసమూ హోనారంతస్యాయన మితి వాతదయ సమస్యేతివా॥ తా. సరిసమూ హమున లేక చేతనాచేతన సంఘాతంబైన ప్రపంచమునకు ఆధారా ధేయమైనవాఁడు నారాయణుఁడనఁబడును.

శ్రీమన్నారాయణాయనమః.

క॥ నారాయణనీనామము । పారాయణఁజేతునాకు పాపములెల్లన్ ।
దూరాసనుదొలఁగింపుము । దారాయిటునుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, భైరవిరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

నారాయణనీవిటురారా మంగళాకార సతసూనసహితాకరా -
నందసుమార నమ్మియున్నాడనురా॥ నారా।

అనుపల్లవి.

సారములేని సంసారములోఁబడి దారిఁదెలియకను తిత్తఁబడినన్ను -
జేరినాకొక దారిజూపు గంభీరుడనుచును నీమమృదుపద -
వారిజంబులనమ్మినాఁడను వాసవార్చిత కేశవాహరి॥ నారా।

చరణములు.

వసుధలోన దశదిశలునుగొనియాడ - దశరథమహారాజతనయుడవై బుట్టి
కుశికసుతునివెంటను - జనితాటకఁగూల్చి తమ్మునిజంటను -
ఏఁ జనక వసుదేశునియింటను - శివునివిల్లు -
ననమబల శౌర్యాధికుడవై - పట్టి రెండుగవిఱిచి వేడ్కగా -
శశిముఖి గాంచి వివాహము - జేసితివి ప్రఖ్యాతిగాహరి॥ నారా॥

జనకవాక్యపాలనము జేయుటకు - ననుజసతియుతుడవై వేగమెనీవు -
వనమునకేగు డెంచి - యుండగను రావణుడు సీతనువంచించి -
ఎత్తుకజన్న - వెనుక హనుమంతుగాంచి - సంతసించి -
దినకరునితనయుని సహాయము - ననుజలధిబంధించి లంకను -
మొనసిముట్టడిజెట్టితివిభవ - మోచనాంబుజలోచనాహరి॥ నారా॥
ఈరీతిగా సలఘోరపాతకుని - పౌరజనపుత్రపౌత్రులతోడ -
ధారుణిబడజేసి - సీతనుగూడి - ఆరూఢిగనుమీరి - పుష్పకమెక్కి -
జేరితయోధ్యాపురి - బట్టముగట్టుక -
కూరిమిని బృందారకులనిజ - కోరికల సమకూర్చితివివర -
భూరికరుణాసారరాయ - పురిపతే నతసురపతేహరి॥ నారా॥

3. శ్రీమాధవాయనమః. తాత్పర్యము.

సూ॥ మాయాః, లక్ష్మ్యాః, ధవః, లక్ష్మీదేవికి భర్తయైనందు వల్లనున్న॥ సూ॥ యదోర్జాయాన్వవాయో మధుః। తద్వంశ జత్వాన్మాధవః॥ తా. యదువనెడి వాని పెద్దకొమరుడు మధుడు అతనివంశమున బుట్టినవాడు మాధవుడు. సూ॥ మధూయతే శత్రూనితివా॥ శత్రువుల కంపింపజేయువాడు మాధవుడనబడును.

క॥ మాధవనినుగొల్చెదనా। ఖేదములెడబాపినీదు కింకరునిగన।
న్నాదరణజేయగాదయ। రాదుగదా సుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, యమునాకల్యాణి - రాగము - ఆదితాళము.

పల్లవి.

మాధవరాయ - సమ్రబోపరావర॥ మాధవ॥

అనుపల్లవి.

మోదముతోడభనదియ్యమూసుప్రసాదమొసగినునుసుగుననేలరా॥మా॥

చరణములు.

బాలసఖుడుకుచేలుడు తెచ్చిన - చేలముసందున దెచ్చినయటుకుల।
చాలప్రియంబునచవిగొనిసత్కృపా - లోలుడై వరములొసగినవరుడవు॥

మానినియైనద్రౌపతియనుతన - మానముబోనవమానమునొందిన -
శ్రీనిధినీదుధ్యానముజేసిన - పూనికతోదయ పూనిరక్షించిన॥ మా॥
దాసులబ్రోచు దైవమీవనియెంతో - ఆశనునీస్తుతి జేసినసన్నిటు -
గాసిలజేయ తగదురాయపుర - వాసకరీవరవరదకుందరదా॥ మా॥

౪. శ్రీగోవిందాయనమః. తాత్పర్యము.

సూ॥ గాం భూమిం, విందతీతి గోవిందః॥ భూమిపొందిన వాడు అనగా భూదేవినాయకుడు॥ సూ॥ గాం ధేనుంవిందతీవా, గోవులను పొందినవాడును అనగా గోవులను వాటిప్రాయమైన చేతనులను స్వాధీనపరచుకొని పాలించువాడనబడును.

క॥ గోవిందయనుచు నేనిను । భావంబునఁనిల్పిపూజభక్తిసలిపెదఁ ।
గావుము నను దయతోడను । రావణహరసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ధన్యాసిరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

గోవిందనినాదము లేగతియని కోరియున్నాడనెదా - సదాహరి॥ గోవిం॥

అనుపల్లవి.

సేవకుడైననే జేసినభవముల - పావనచరిత్రా బారదోలుహరి॥ గోవిం॥

చరణములు.

దాసిపునీవనుచు ముదముననీ - దరిజేరితిమ్రొక్కుచు -
శ్రీకరవరసీతారమణతుల - శీదళభూషణ ప్రీతితోబ్రోవుము॥ గో॥
బాలుడమూఢుడను తామసుడను -
పాపపుణ్యపుడను మేలోర్వనివాడమిత్రభేదకుడ -
కూరిమితోనను - మన్నింపవేహరి॥ గోవింద॥
పామరుడనునీచుడకలనైనను - రామాయననివాచ్యుడ -
తేమారునుపర - భామినులనుజూచి -
కామించితిపిసున - కారుణ్యాంభోనిధి॥ గోవింద॥

వాసవాదివినుత - రాయపుర - వాసమంగళచరిత -
భాసురాంగనేదోసకారినైన - దాసరితప్పలుదండముతోసరి॥ గో॥

౫. శ్రీవిష్ణవేనమః. తాత్పర్యము.

సూ॥ విశ్వవేష్టివ్యాప్నోతీతివిష్ణుః॥ విశ్వమును వ్యాపించియుం డువాడు॥ సూ॥ సర్వం విష్ణుమయం జగత్॥ అనుటవల్లను జగమంత నిండియున్నవాడౌటచేత విష్ణువనే పేరుగలవాడనుట.

క॥ విష్ణుడనీపదయుగముల। నిష్టముతోనాదుమదిని నిల్పిభజింతుగ।
గష్టములబారిబోలుము। స్రష్టవినుతసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ఖరహరప్రియరాగము - ఆదితాళము.

పల్లవి.

విష్ణుడనీవువేల్పవైయుండగ - వ్యర్థపుదేవ్రులేలనేనాకు॥ విష్ణు॥

అనుపల్లవి.

నిష్టముదీర్చునింతితానుండగ - కష్టపువారకాంతయదేలె॥ విష్ణు॥

చరణములు.

సొచ్చపుజాహ్నవతోనమరించిన - హెచ్చగుభూషణా లింటిలోనుండగ।
తుచ్ఛములైనసొమ్ములువాల్చేడి - యిచ్చనుబొందనేలనెనాకు॥ వి॥
పొందుగనాకముహోలగజాలిన - సుందరసౌధపు మందిరముండగ -
గుందుచు మాలగుడిసెలలోపల - గొబ్బునదూరనేలనేనాకు॥ విష్ణు॥
వాయునుతావన రాయపురసదన - బాయకభక్తుల పాలనజేయను -
నాయకుడీవైయ్యుండగనన్యుల - నమ్మిసేవింపనేలనెనాకు॥ విష్ణు॥

౬. శ్రీమధుసూదనాయనమః. తాత్పర్యము.

సూ॥ మధోరసురస్య॥ రిపుః, మధురిపుః॥
మధుఅనెడి రాక్షసునికి శత్రువైనవాడనుటనని దెలియునది.

క॥ మధుసూదన నిన్ననయము। వదలకభజియింతునాదు వాంఛలొసగుమా। సదయుడవీవైకుందసు। రదనాహారిసుప్రకాశరాయపురీశా॥

కీర్తన, పూరికల్యాణి - రాగము - తిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

మధుసూదనా - నను బ్రోవవే॥ మధు॥

అనుపల్లవి.

పదిలంబుగా నీవె దైవమని - మదినమ్మినే నీపాలబడితి॥ మధు॥

చరణములు.

పతితులపాలన జేతునని - సతతంబుచేతను కంకణం -
బతిప్రేమతోడ ధరియించియున్న - పతితులపావనులజేసిన॥ మధు॥
పరమాత్మనీ వరభక్తుడైన - కరిరాజునక్రముచేజిక్కి -
హరియాదిమూల మనివేడగానే - బిరబిరనా కరినిగాచిన॥ మధు॥
అనయంబు నీపదవారిజంబు - లనుభక్తితో డనునమ్మితీ -
ఘనరాయపురిమును నేలుచున్న - వనజాక్షశ్రీ వాసవాదినుతా॥ మ॥

౭. శ్రీత్రివిక్రమాయనమః. తాత్పర్యము.

సూ॥ బలిబంధనకాలె త్రిషులోకేషు త్రయోవిక్రమాః, పాద న్యాసాయస్వసః॥ బలిబంధనకాలమందు మూడులోకములను విశ్వరూపుడై మూడడుగులుగా గొలిచినవాడగుటచేత త్రివిక్రముడనే పేరు గలవాడనంబడును॥

క॥ శరణు త్రివిక్రమయనుచును । మరువక స్మరియింతునాదు మానసమున । న్నరమరసేయకుమాశు । భ్రభరదనహరి సుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, యమునాకల్యాణి - రాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

హరి త్రివిక్రమా - నా - కభయమొసగుమా॥ హరి॥

అనుపల్లవి.

చరణవిజితసరసిజాత- సదయూహృదయాయి దేనీపదములెదనమ్మితిర॥ హ॥

చరణములు.

రావణమదహరా - నను వేగ - రక్షింపవే శ్రీకరా -

భావజారినుతపదసరసిజ- భరణాభరణాకరుణాకర శ్రీధరణీరమణా॥ హ॥

మేరునగధీరా - నీకు - మిక్కిలి మ్రొక్కెదరా -

వేరేదైవముల వేడగబోను సుర-ద్విరదవరదశుభకరదానవదురదా॥ హ॥

వాసవాదివినుతా - రాయపుర - వాసశుభచరితా -

భాసురాంగనీ పదములె గతియని -

పదిలంబుగ నామదిలో భజియించెదరాగదరా॥ హ॥

౮. వామనాయనమః. తాత్పర్యము.

బలిచక్రవర్తి యూమొదర్చి ఇంద్రలోకమాక్రమించుటకు ప్రయత్నించుచుండగ శ్రీమన్నారాయణమూర్తి వటుడై బలిచక్రవర్తివద్దకు వెళ్లి మూడడుగుల స్థలము యాచించి విశ్వరూపుడై బలిచక్రవర్తిని పాతాళలోకమునకు కణగద్రొక్కి ఇంద్రాదులను రక్షించుట.

క॥ వామనసీపదయుగములు । నామనమున పూజజేతు నళినభవనుతా।

కామితమును లొసగుమాను । త్రామార్చిత సుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, మోహనరాగము - ఆదితాళము.

పల్లవి.

వామనరారా - వరములనొసగరా॥ వా॥

అనుపల్లవి.

నామనవినివిని ననురక్షింపను - నీమనసున ప్రేమనించి వేగయిటు॥ వా॥

చరణములు.

అంచితముగ నాదు - సంచితములనెల్ల -

ద్రుంచియు నన్ను రక్షించవేగయిటు॥ వా॥

పాతకుడగు నను-నేతీరున నైన - సీతాపతి నను స్థిరముగ బ్రోవయిటు॥ వా॥

నేరకతప్పులు నేనుజేసితిగాని - మారజనక నను మన్నించి బ్రోవయిటు॥ వా॥

వేయుభంగులను వేడిన నీమది-రాయిజేయకుర రాయపురీశాయిటు॥ వా॥

౯. శ్రీధరాయనమః. తాత్పర్యము.

శ్రీమత్సుందకటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్రగంగాధరామ్॥ (అను ప్రమాణము చొప్పున) విధిశివాది సర్వచేతనులకు ఐహికాముష్మికాది సర్వ పురుషార్థములిచ్చి బ్రోచే జగజ్జననియైన శ్రీమహాలక్ష్మిని తన వక్షస్థలమందు ధరియించి జగత్పతి తానని బరగు శ్రీయఃపతిని సమ స్కరించెద ననుట.

క॥ శ్రీధరనీవేగతియని। మోదముతో దలచినేను మోక్షాసక్తిన్।
నీదరిజేరితిబ్రోవగ। రారాహరి సుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, కల్యాణిరాగము - రూపకతాళము.

పల్లవి.

శ్రీధరకరివరదా గుణశేఖరావినుము - హరిశ్రీకరా దాసవశీకరా॥ శ్రీ॥

అనుపల్లవి.

సాధువులను ననుదినమును - సరగను కరుణించితివని -
నీదరిజేరితిని త్రిభువనేశ్వర - ఖగేశ్వరచరణా॥ శ్రీధర॥

చరణములు.

నేరకతనయులుజేసిన - నేరములను తలితండ్రులు -
కూరిమికనుపున నెంచుకొని - కృపజూచు పగిది
బాలుడమూఢుడ దీనుడ - పరమలోభుడను నీచుడ -
కూలకర్ముడను కామ-క్రోధ సహితుడ -
మాలిమితోనుత నన్నిక - మన్నన జేసియు కాలుని -
పాలుగజేయక బ్రోవుకృ-పానిధి సుగుణోదధిహరి॥ శ్రీ॥
నీసరిబోలిన వేల్పుల - నిఖలజగములను గానక -
నీసేవకుడనై కుదిని నిన్నే సమ్మతి - నోశశిముఖనీనిజ -
దాసులలో నొక్కనిగజేసి బ్రోవురాయపురని -
వాసవిబుధతోషణహరి॥ శ్రీధరకరివరదా॥ శ్రీ॥

౧౦. శ్రీహృషీకేశాయనమః. తాత్పర్యము.

సూ॥ హృషీకాణామింద్రియాణామీశః।

ఇంద్రియములకు నీశ్వరుడగాన హృషీకేశు డనంబడును.

క॥ వందనము హృషీకేశా। సుందరశుభలాంగ్రీశ విభవవిలాస।
ఇం[illegible] [illegible] [illegible] రాయపురీశా

[illegible] - [illegible]

[illegible]

వందనం హృషీకేశా - [illegible] [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] - [illegible] [illegible]
[illegible] - [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] - [illegible] శ్రీహరి॥ [illegible]
[illegible] [illegible] హరి।
[illegible] - [illegible] హ।
[illegible] - [illegible] హరి-వ॥
[illegible] [illegible] [illegible]

౧౧. శ్రీ[illegible]. తాత్పర్యము.

సూ॥ [illegible]
తామరకములను [illegible]

క॥ శ్రీ[illegible] [illegible] ।
[illegible]

కీర్తన, జంఝూటిరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

పద్మనాభా - పద్మనాభా॥

అనుపల్లవి.

పలుకవిదేమిపాపమా పంతమాహరి॥ పద్మనాభా॥

చరణములు.

నీవెతల్లిదండ్రిదైవమనుచును -
 భావించియున్నాడ యిదియేమిపాపము పంతమాహరి॥ పద్మ॥
మధురిమలెననీమాటలునాతో -
 సదయుడనై బల్కవిదియేమిపాపము పంతమాహరి॥ పద్మ॥
దాసులభుడనితలచినినుస్తుతి -
 జేసినమాట్లాడవిదియేమిపాపము పంతమాహరి॥ పద్మ॥
నాయెడదయలేకనన్నిట్లుజేసెదవు -
 రాయపురాధీశ యిదియేమిపాపము పంతమాహరి॥ పద్మ॥

౧౨. శ్రీదామోదరాయనమః. తాత్పర్యము.

సూ॥ ఉదరేదామయస్యేతిదామోదరః॥ ఉదరమందు తులసీ మాలికలుగలవాడన్నమాట॥ సూ॥ దామ్నా ఉదరేమాత్రా బంధః॥ బాల్య మందు యశోదాదేవిచేత పలుపున నుదరమందు కృష్ణుడు గట్టబడినవా డౌటచేత దామోదరుడను నామము గలిగెనన బడును.

క॥ దామోదరనీనామము। నేమారునుదలచినట్టి విమలాత్ములకున్ ।
 కామ్యంబులొసగుమపురుషు। రామాహరిసుప్రకాశరాయపురీశా॥

కీర్తన, ఖరహరప్రియరాగము - ఆదితాళము.

పల్లవి.

దామోదరానామమువిని - దాస్యంబుగను పాలింపుమా॥ దామోదరా॥

అనుపల్లవి.

నీమంబుతోడనునిన్నునే - నిత్యంబుమదిదలచువాడ॥ దామోదరా॥

చరణములు.

జపముసేయుటెటిసరణినేనెరుంగా - నుపవాసములనుండనేనెరుంగా -
చపలమానసుడసర్వమూఘుడను - నెపములెన్నకనన్నేలుకొనుమా॥దా॥
జారచోరనీనుసాటివేల్పులింక - వేరనుచుమదినిశ్చయించినిన్ను -
సారెకునుస్తుతిసల్పుచున్ననాపై - నేరమెన్నసీకునీతియటరా॥దామోద॥
తోయజాక్షనినుస్మరియింపకనా - ప్రాయమెల్లనేలపాలాయనయ్యా -
 బాయజాలనినురాయపురనివాస -
 హాయిగానునననునాదుకొనుమా॥ దామో॥

శ్రీసంకర్షణాయనమః - తాత్పర్యము.

సూ॥ శత్రూన్ ప్రళయేజనాన్వా సంకర్షతి సంహరతీతిసంకర్షణః॥
దేవఋషులకు శత్రువులైన రాక్షసులనున్ను ప్రళయమందు బ్రహ్మాదిపిపీ
లికాద సర్వపదార్థములనున్ను సంహరించు వాడగుటంజేసి సంకర్షణు
డనంబరును.

క॥ సంకర్షణాయనిమదిలో। పొంకముగభజించునట్టిపుణ్యాత్ములకున్।
 సంకటముహతముధరించ। క్రాంకితకరసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, హుసేనిరాగము - ఆదితాళము.

పల్లవి.

సంకర్షణాఖ్య సంక్రందనాదివినుత॥ సంక॥

అనుపల్లవి.

పంకేరుహావిజిత పాదగానవినోద॥ సంక॥

చరణములు.

చక్కనిసామినిన్ను నే - మక్కువతోడనామది -
 పెక్కుభంగులనుస్తుతి నిక్కముగజేసెద॥ సంక॥
పన్నగశయనా విన్నపమాలకించి -
 క్రన్ననసేలుము సుప్రసన్న మాధవశ్రీలోల॥ సంక॥

బాయకనిన్నుపూజ - సేయుచున్నాఁపైని -
ధోయుటనాయమూ రాయపురాధీశ శ్రీశా॥ సంక॥

౧౪. శ్రీవాసుదేవాయనమః. తాత్పర్యము.

సూ॥ వసుదేవస్యాపత్యంపుమాన్॥ వసుదేవుని కుమారుడు వాసుదేవుడనిన్ని॥ సూ॥ వసంత్యస్మిన్ జగతీతివాసుః వాసుశ్చాసౌదేవశ్చ వాసుదేవః॥ అన్నిజగములు తనయందు గలదేవుడు॥ వసనివాసె జగతి వసత్యయమితివా॥ చరాచరాత్మకమైన జగమంతయు తనయందుసుఖముగా నివసించ యోగ్యమై చోటిచ్చుదేవుడని తెలియునది॥

క॥ శ్రీవాసుదేవనినుమతి । నేవేమనుచిత్తపూజ లేర్పడ సేతున్ ।
కేవసుడగు సమ్మోదను । రావమ్మాసుప్రకాశ రాయపురీశా॥

౧౪. ఖరహరప్రియరాగము - ఆదితాళము.

పల్లవి.

వాసుదేవనినునిడరా - మాపావే॥ వాసు॥

అనుపల్లవి.

వాసిగనినుమది వర్ణనసేయుచు-గాసినినొందితి నాకన్నియు బాపకయున్న॥

చరణములు.

అరయమునిన్ను నామసమునందున నిల్పి -
వినయముగ నాపూజ - ఘనముగజేయగ -
కనికరముననా మనవినిగైకొని -
ననుదరిజేర్చుకున్న నగరటరాజనులూహా॥ వాసు॥

చిలువలప్రక్కలి జెలగిగ్రమించిన - జలనిధిలోజలముద్దాగిన -
కలుకుచుమంకరి - పంకరికుదాల్చిన -
చెలువలరంగసర సింహమైనిలచిన॥ వాసు॥

పసువులినందు ప్రేమల్లగోపకా - తరుణులగురుకుచ స్థలముల ఘురుగున -
మెచ్చివారిన నీవెంటనిరిగినే-పరిహాసింపుమ రాయపురివాసునన్నేలకున్న॥

౧౫. శ్రీప్రద్యుమ్నాయనమః. తాత్పర్యము.

శ్రీవ్యూహ వైకుంఠమందు శ్రీమన్నారాయణుండు జగత్సృష్టి స్థితి సంహారములనే మనము నకై పరిగ్రహించిన దివ్యస్వరూపములు మూటిలో ప్రద్యుమ్నావతారము మొదటిది రాజసగుణాది స్థానముచే మన్మథ చతుర్ముఖాదులద్వారా జనత్సృష్టిని నడిపించె ప్రద్యుమ్న మూర్తిని నమస్కరించెదను అని తాత్పర్యము.

క॥ ప్రద్యుమ్నలోకపావన । ఖద్యోతసమాన తేజ ఖండితదనుజా ।
సద్యోముక్తిప్రసంగను । రద్దువలమను ప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ఆనందభైరవి రాగము - మిశ్ర... వి.

ప్రద్యుమ్న యెంతో గలవుగా గలవు ... అగుపడవి.

స్థైర్యానికి సౌఖ్యాలే సమకగఫ॥ ప్రద్యు॥

చరణములు.

నన్ను బ్రోవకున్న విడువా - నిన్ను విడువ - నా
కన్నతండ్రి నన్ను గావగ బరువా॥ ప్రద్యు॥
ఏలనాపై దయరాదు-దయరాదు-జగ-దీశ్వర నినువినా గతి వేరే లేదు॥ ప్ర॥
చాలదయ మీను నామీదా - నామీదా - స్వామి -
జాలజూటిన సాము కరుణకహోదు॥ ప్రద్యు॥
రాయపురాధీశ వినుము - శ్రీశ వినుము - నా -
కాయము నీసొమ్ముగా జేసుకొనుము॥ ప్రద్యు॥

౧౬. శ్రీఅనిరుద్ధాయనమః. తాత్పర్యము.

సూ॥ బ్రహ్మసూర్వోశ్చ కేతుస్సాదనిరుద్ధః॥ కల్పాదియందు నారాయణుండనిరుద్ధమూర్తియై బ్రహ్మను బుట్టించినవాడు కనుక నున్న॥ సూ॥ ననిరుద్ధతే త్రైవిభ్యనిరుద్ధః॥ పరులచే నడ్డగింపబడని వాడని తెలియునది.

క॥ అనిరుద్ధనిన్ను సతతము - మనమున పూజింపఁబట్టి మనుజుండరయం
గనుజీవిత శవమగువా। రణపోషకసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, కల్యాణిరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

అనిరుద్ధనీవిట్టికఠిన మానసుడని - హరిహరి యెరుగనైతిని॥ అని॥

అనుపల్లవి.

అనిశమునిను మదినర్చింపుచున్నట్టి - తనయుడనిమనమునను
చనువునకినుకమానవు - నెనరునూనవు॥ అని॥

చరణములు.

సురుచిరముగనీదు చరణాంబుజములందు -
నిరతమునామది నిల్పిభజింపగ - కరముప్రేమను-నీవువేగనాదు -
సరసకేలరావువచ్చిసను - సరిగరక్షింపకున్నావు సంతతమున -
స్మరమరజేసేవికనుసుస్థిరముగను మధురరితములపో -
దరిమిసను గారవింపకున్నను - సదా నీదాసులలోనినునే -
పరిహసింపును పురిహరణనుత॥ అనిరుద్ధ॥
ఇలలోనివుదాస సులభుడనుచును-తొలినీసుభక్తులెల్ల బలుకగనేవిని -
సలలితంబుగాను నీపదముసన్నిధిబడినాను అశ్రాంతము -
పలుదెరగులుగాను నిన్నేప్రస్తుతించినాను నామీదను -
అలుకబూనెదవేమికోదువల నాచరించితి నయ్యనాకును -
తెలియబల్కుము స్పష్టముగనా దేవరాధరణీవరాహరి॥ అని॥
కాయజారికమలాసనముఖసురగణసేవితపదకమలయుగానిను -
బాయహాలవినుమునేజేసినబాపములనుదునుముపదంబడి -
నీయనుగ్రహధనమునొసగినన్నేలితేనిఘనముఆలాగున -
జేయకున్ననునేటికీసిగ్గుదక్కదుగుట్టుగనునను -
తోయజాక్షకరుణజూపుమురాయపురవరగేయగిరిధరహరి॥ అని॥

౧౮. శ్రీపురుషోత్తమాయనమః. తాత్పర్యము.

సూ॥ పురుషేషూత్తమః॥ పురుషోత్తమః॥ పురుషులయందు ఉత్తముడున్ను స్త్రీప్రాయంబైన సకలాత్మలయందునాయకుని సరణినిత్యానందంబిచ్చువాడు పురుషోత్తముండనంబడును॥

క॥ శ్రీపురుషోత్తమనీవే । ప్రాపనుచునుసంతతంబు భజియించెదనా ।
పాపంబులనెడబాపను । కాపేలరసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, శ్రీరాగము - రూపకతాళము.

పల్లవి.

పురుషోత్తమునినునామది - పొలుపారగనేడలతు॥ పురు॥

అనుపల్లవి.

సరసోత్తుంబులకరమిా - సరమేలర శ్రీకరుణాజలధీ కరివరదాహరి॥పురు॥

చరణములు.

సరోజభవగిరీశముఖ - సురాసురులకెల్ల -
పరాత్పరుడవయ్యునునా-పై నీదయలేకుండినపరువాసరిబరువాహరి॥పు॥
ముదంబుననీపదాంబుజము- లెదర్చనమ్మినాను -
సదాకాలమునునాపై చలమేలరనాకర్మఫలమూ వ్యాకులమూహరి॥పు॥
అనాథునికననునీ - వనాదరణజేయ -
కనామనవిక్రృతతోవిని కరుణింపుమునన్నరగ - స్కరుణాకరధరణీవర॥పు॥
పరాకుపలదురాయపుర - హారీనాదుపైని -
బిరానననుబ్రోవగయీ-బిగునాతగువాసగవా లగవాయిదిఖగవాహన॥

౧౯. శ్రీఅధోక్షజాయనమః. తాత్పర్యము.

సూ॥ అధోక్షాణాం జితేంద్రియాణాం జాయతే ప్రత్యక్షభవతీతివా అధోక్షజః॥ జితేంద్రియులకు ప్రత్యక్షమగుటంబట్టి అధోక్షజుడాయెను.

కం॥ దండంబు శ్రీయధోక్షజ । ఖండింపుము నా మపూర్వ కర్మములెల్లన్ ।
న్నండజగమనా శరదో । ర్దండహరిణసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, శాహాన రాగము - రూపకతాళము.

పల్లవి.

అధోక్షజా సతతముని - పదాంబుజంబులనమ్మితి॥ అధో॥

అనుపల్లవి.

సదాశివార్చితపదయుగ - సనాతనా సామజపాలన॥ అధో॥

చరణములు.

ధారుణిపై క్రూరుల విదారణజేసియు దాసుల -
గూరిమితో సతతగాచిన - గుణనిధి మోహనదేహ హరే॥ అధో॥
సోదరుడౌ వాలిచేత సుగ్రీవుసంక్లిష్టుడై -
నీదరి జేరిన యాతని - సదంకుశునిగజేసియు బ్రోచిన॥ అధో॥
రచ్చను ద్రౌపది యువతీ - లోచ్చవడియుచున్న నార్తి -
సచ్చపు భక్తి వేడిన - నామోదముతోడ గాపాడిన॥ అ॥
వాసిమీర రాయపురిని - వాసుడవై యుండి నన్ను -
గాసినొంద జేయ నీకు - ఘనంబె సన్నావర దేవర॥ అధో॥

౧౯. శ్రీనారసిహ్మాయనమః. తాత్పర్యము.

ఈశ్వరోహమహంభోగి॥ యను ప్రమాణమునకు లక్ష్యముగా బలైశ్వర్య గర్వముచే జీవుడైన తన్ను సర్వేశ్వరుడని భ్రమించి దేవ మనుష్యాదులను బహు హింసలొనర్చినది చాలక తనయందు ఈశ్వర ప్రతి భక్తిచేయలేదను మత్సరమున॥ ప్రహ్లాదో జన్మవైష్ణవః॥ అను ప్రసిద్ధ భగవద్భక్తుడను తన తనయుడైన ప్రహ్లాదుని బహుముఖము గా నొప్పించిన హిరణ్యకశిపుని ద్రుంచుటకొఱకు నరసింహరూపియైన శ్రీహరిని సమస్కరించు మన్నా ననుట.

క॥ ఓంనారసింహమూర్తి। ఓంప్రహ్లాదనుతకీర్తి యుగ్రస్ఫూర్తి।
ఓంక్లీంహ్లూంఛంఘ్లీఘ్లూ। హ్రీంహ్రీంరంసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, హిందుస్థానికాపి రాగము - ఆదితాళము.

పల్లవి.

నారసింహాయిందురారా - నన్నుబ్రోవవేరా॥ నార॥

అనుపల్లవి.

ఘోరనైరిసంఘవి - దారమేరుధీరా ఓంకారబీజాక్షరఘోరరక్తలోచన॥

చరణములు.

సర్వమంత్రసర్వయంత్ర సర్వతంత్ర -
సర్వస్వరూపసర్వభయ నివారణ సర్వరోగఖండన॥ నార॥

దుష్టభూతనిగ్రహా - శిష్టజనపరిగ్రహా -
దుష్టహిరణ్యకశిపు - త్రుంచిపరాత్పరా॥ నార॥

వాసవనుతప్రహ్లాద - వరదరాయపుర -
వాసవిబుధగణ - వందితపదయుగా॥ నారసింహా॥

౨౦. శ్రీఅచ్యుతాయనమః. తాత్పర్యము.

సూ॥ నచ్యవతీత్యచ్యుతః॥ నాశములేనివాడును శాశ్వతమైన వాడును తనయాశ్రితులచే జారవిడువనివాడగుటచే అచ్యుతుడాయను॥

క॥ అచ్యుతనీవేగతియని। యిచ్చనునద్భక్తిపూజ నెప్పుడుసేతుఁ।
మచ్చికతోననుబ్రోవుము। రచ్చవలదుసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ధన్యాసిరాగము - రూపకతాళము॥

పల్లవి.

అచ్యుతానన్నునమ్మి - లోచ్చనొందఘనమా॥ అచ్యు॥

అనుపల్లవి.

మచ్చికతోనామొరాల్కె - లిచ్చిబ్రోవునిమమాహరి॥ అచ్యు॥

చరణములు.

ప్రేమతోడసామినీదు - నామకీర్తనంబుజేయు -
నామనోభిమతమివ్వవి - దేమిరామహో మహాత్మ॥ అచ్యు॥
ధారునిలోనినుబోలు - దైవములేదనుచుమదిని -
కోరియున్న నన్ను దుఃఖ - వారిధినిబడద్రోసితి॥ అచ్యు॥
కొండవలెనునిన్ను నమ్మి - యుండిపాపచయములునా -
యండజేరవనుచునిర్భ - యంబుతోడనేనుండగ॥ అచ్యు॥
మాయదారివనుచునని - మన్మమెఱిగియుండితేశ్రీ -
రాయపురాధీశనా - యుబంబునబిగిగట్టుమునే॥ అచ్యు॥

౨౧. శ్రీజనార్దనాయనమః. తాత్పర్యము.

సూ॥ సముద్రమధ్యవర్తినో జనామోన్నాసురాన్దర్దతి వానితిజనార్దనః॥ సముద్రమధ్యమందుండెడు జనులనెడు నసురుల బీడించువాడు॥ ప్రళయకాలే జనాన్సర్వా నసిఅర్దయ తీతివా జనార్దనః॥ ప్రళయకాలమందు నెల్లజనులను తనయందు లయపరుచుకొనువాడనుట॥
క॥ జోకలుజేతుజనార్దన । ఖ్యాతిగనాపాతకముల ఖండించియున ।
న్నీతరినిబ్రోవుదేవా । రాతివైరినుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ఖమాచిరాగము - ఆదితాళము.

పల్లవి.

జనార్దనాయీచలమికమానరి - వనోజనేత్రాతాళనురా॥ జనా॥

అనుపల్లవి.

అనాదరణజే - సినాసామినిను వినాగతియెవరు సనాతినాపరిగి॥ జనా॥

చరణములు.

ఘనముగనీపదవనజములను - నను దినమ్మనుమనమునవినుతిసునర్చెద॥
పరమపురుషమందరగిరిధరనగహారి- గిరుడగమనసయరిహరనుతవర॥జనా॥
అసురులయసువులనణపనురాయపు - రసదనపరిబంధశౌభు పైబట్టన॥జనా॥

౨౨. శ్రీఉపేంద్రాయనమః. తాత్పర్యము.

సూ॥ ఇంద్రముపగతః అనుజత్వాదుపేంద్రః॥ ఇంద్రునికితమ్ముఁడు గానను పేంద్రుఁడనంబడియె॥ సూ॥ యింద్రరక్షణాయతత్స మీపేస్థితో వా॥ ఇంద్రునిరక్షించుటకై అతనివద్దనారాధ్యుఁడై యున్నవాఁడనుట॥ సూ॥ ఇంద్రలోకాదుపరితిష్ఠతీతివా ఉపేంద్రః॥ ఇంద్రలోకమునకంటె పై లోకమందున్న నాకమనుస్థానముగలవాఁడు గనుక ఉపేంద్రుఁడనంబడెను.

క॥ జేజేలుశ్రీయుపేంద్రా। నాజన్మముసఫలమాయెనయ్యనినువినా ।
జేజేలులేరుబ్రోవుము । రాజితముగసుప్రకాశరాయపురీశా॥

కీర్తన, కాపిరాగము - ఆదితాళము.

పల్లవి.

ఉపేంద్రయిటురారా - వేగ॥ ఉపేం॥

అనుపల్లవి.

అపారమహాసీ కృపారసమొసగ - కృపాళుఁడవై గులుగుచు వేగమె॥ ఉపేం॥

చరణములు.

సతాఘసముదయ హతాబ్జనయనవి-నతాసుతగమన కృతార్థుఁజేయుము॥
అనాదరణజేసిన నాసామివినిను - వినాగతియెవరు సనాతనాసరిగ॥ ఉ॥
పరాకునికవలదు రాయపురిహరి - పురాణపురుషా ధరారమణశ్రీ॥ ఉ॥

౨౩. శ్రీహరయేనమః - తాత్పర్యము.

బ్రహ్మరుద్రేంద్ర యమ వరుణాది దేవతలను మహాప్రళయమందు హరించి తనయందు లయించుకొనువాని వేక ఆబ్రహ్మ పిపీలికాది సమస్త బద్ధాతులయొక్క పాపములను హరించి యేలువాని నమస్కరించెదననుట.

క॥ సతతముహరియనిమదిలో।నతిభక్తిని దలచిపట్టి యమలాత్ములకున్।
పాతకెల్లబాపుచుబ్రగచ । క్రతుపతినుతసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, కాంభోజిరాగము - ఆదితాళము.

పల్లవి.

హరిహరినాపై కరుణనుబూనుము॥ హరిహరి॥

అనుపల్లవి.

పరిపరితెరగుల ప్రస్తుతిజేసిన - నిరతముననుకని కరమునబ్రోవవు॥ హరి॥

చరణములు.

ముముక్షులులను పావనులజేసితి వనుచు నుతొల్లిటి ఘనులు దెల్పగ -
వినిముదముననిచు ననుదినముచునా - మనమునదలచెద మక్కువతోడ॥
ముదమొసవగనీ పదయుగములనే పదిలముగనునా యెదభజియించెద-
బుధజనరక్షక సదయుడవై ముక్తి-పథమునుజూపుము పావనచరితా॥హ॥
ఇలనురాయపుర నిలయుడవనుచును-సలలితంబుగ సన్నుతిజేసిన -
నిలవరముగనన్నేలుటకికనీ చలమువలదుచం చలనిభదేహ॥ హరి॥

౨౮. శ్రీకృష్ణాయనమః. తాత్పర్యము.

సూ॥ సర్వంకరోతీతికృష్ణః॥ అన్నిటిని సృష్టిజేయువాడును సూ॥ సుకృష్ కరణౌ దైత్యాక్ కర్షతీతివా॥ దైత్యుల సంహరించువాడును॥ సూ॥ కృష్ణవివేఖనే కృష్ణవర్ణత్వాద్వా॥ కృష్ణః॥ కృష్ణవర్ణుడనగా నీలమేఘ శ్యాముడైనందున కృష్ణుడనబడును.

క॥ శ్రీకృష్ణనీదురూపము। నాకన్నులజూపినన్ను నానందాబ్ధి।
జోకగమునుగజేసితి। ప్రాకటముగసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, షరజురాగము - ఆదితాళము.

పల్లవి.

శ్రీకృష్ణదేవా - సేతునీసేవా॥ శ్రీకృష్ణ॥

అనుపల్లవి.

శ్రీకరమగునీసేవనాకొసగి - ప్రాకటముగనా పాపముబాపితి॥ శ్రీకృష్ణ॥

చరణములు.

సోముని గేరెడి మోముతో నుతను -
శ్యామలమా దేహచ్ఛాయతో నుతను -
గోముగముద్దు గుల్కుచునిల్చునీ -
కోమలరూపము నేమదినిల్పుదు॥　　శ్రీకృష్ణ॥

పొంకముగానిరు వంకల శ్రీభూ - పంకజాక్షులు బాగుగగొల్వగ -
శంఖముచక్రము చేతధరించినా - వంకనునిలచిన వారిజనాభ॥ శ్రీకృష్ణ॥

శ్రీయుతమానీ చిన్నియురంబున - శ్రీవత్సంబను చిహ్నమువెలుగగ -
బాయని ప్రేమను రాయపురంబున - నాయెదుటను ప్రసన్నుండై నిలచిన॥

మంగళము.

క॥ మంగళమునీకురఘువర । మంగళమింద్రాదివినుత మంగళ మెపుడున్
మంగళము ద్రుతసుదర్శన । మంగళకరసుప్రకాశ రాయపురీశా॥

మంగళము, ఖమాచిరాగము - అటతాళము.

పల్లవి.

మంగళమురామచంద్రా నీకు - మంగళము కీర్తిసాంద్రా॥　　మంగళము॥

అనుపల్లవి.

మంగళవిగ్రహమాధవ శ్రీధర - రంగుగభక్తులరక్షించెడునీకుమంగళము॥

చరణములు.

రాజీవలోచనరాకాశశివదన - నాజన్మమీడేరెనయ్యనీకిపుడు॥　　మంగ॥
పాపవిదారణపాలితవారణ - తాపసమందారదాశరథినీకు॥　　మంగ॥
అండజవాహనఅంబుదసమదేహా -
సుండవిశయనాఖిలాండనాయక॥　　మంగ॥
వాయుసుతావనరాయపురసదన - కాయజజనకకమలజానినీకు॥ మంగ॥

తే॥ గీ॥ బొడ్డువంశపయోదధి పూర్ణచంద్రు ।
డైన శ్రీమూర్తిదాసుని యంతరంగ ।
భక్తునునుపుత్రుమనునైన బాలకుండ ।
సుదర్శనాఖ్యుడనాపేరుసుజనులార ॥

క॥ శ్రీకరముగజేసితినే । నీకేశవనామములననిష్టములోడగ ।
ప్రాకటముగబఠియించిన । లోకులకునువరములిమ్ము లోకాధీశా॥

శ్రీసుదర్శనదాస చరణౌశరణం ప్రపద్యే.

శ్రీకేశవనామ సంకీర్తనలు

సంపూర్ణము.



శ్రీరస్తు.

శ్రీ కరివరదరాజస్వామి కీర్తన.

సుగంధీవృత్తము.

శ్రీరమామనోవిహార చిన్మయస్వరూపపం ।
కేరుహాబ్జభవాదిదేవ కీర్తితోరుపాదద్వ్యం ।
ద్వారవిప్రకాశదేవ తారిమైరిసుందరా ।
కారమేరుధీరదివ్య కాంచిపట్టణేశ్వరా॥

కీర్తన, ధన్యాశిరాగము - ఆదితాళము.

పల్లవి.

పరమదయాఘనశరణుకరివరదా । పంకేరుహపాదా॥ శర॥

అనుపల్లవి.

గరుడగమనసురవరమునిసన్నుత - చరణశరజభవహరతరసుచరిత॥ శర॥

చరణములు.

కరిమకరముచేబడివేసారి - హరిహరియనిపలుమరునినుగోరి -
మొఱలిడబిరబిరజనిమకరిజీరి - కరుణతోమతకరిగాచితశౌరి॥ పర॥

భువిలోపలనేనరుడై బుట్టి - పొలుపుమీరనేజేసినయట్టి -
భ్రమమింతింతనుచునోటబట్టి - పలుకలేనుబ్రోవుముచేబట్టి॥ పర॥

శశిభాస్కరలోచననీపాద - బిసరుహములునమ్మిననామీద -
నిసుమంతకరుణనిడినాబాధలెల్ల - మాన్పినన్బ్రోవగరాద॥ పర॥

వనజనయనఘనముగనాచెంత - కనుసరగనువచ్చియునాచింత -
లనుదునుమనుమనముననొక్కింతి।కనికరమూనరెకరుణాస్వాంతవ॥

క॥ వరచెన్నపురముసకును। తిరముసరాయపురమునస్థాపించినశ్రీ।
హరిభజనలోనుజేరిన। హరిదాసులబ్రోచువరదుడంతఃకరుణ॥

శ్రీ కరివరదస్వామికీర్తన

సంపూర్ణము.



శ్రీరస్తు.

శ్రీప్రసన్నరాఘవపరబ్రహ్మణేనమః.



శ్రీపార్థసారథిపంచరత్నములు.

ఉ॥ శ్రీరమణీమణీహృదయ శేఖరభీకరదైత్యనంశనం।
వారనవోదజాత ప్రముఖామరపూజిత దివ్యపాదపం
కేరుహజారచారి తవకింకరపోషణ దివ్యమంగళా।
కారశుభాననా సుగుణ కంధికృపానిధి పార్థసారథీ॥

కీర్తన, హనుమతోడిరాగము - రూపకతాళము.

పల్లవి.

పాహిమాంపార్థసారథీ - కృపానిధీ॥ పాహి॥

అనుపల్లవి.

దేహవిజితనీలాసుకపోలాగోపాలబాల॥ పాహి॥

చరణములు.

నందగోపాలప్రియసుతా - భక్తజనా - నందకరగోపీజనావృతా -
బృందావనవాసమానిబృందపోషమందహాస॥ పాహి॥

దుష్టదైత్యకులవిభజనా - శశివదనా - శిష్టజనకృపానురంజనా -
అష్టభార్యాసమన్వితాబ్జనేత్రశక్రజామిత్ర॥ పాహి॥

చంచలనిభహేమముకురాలా - గిరిధర - వంచితదుర్మదశిశుపాలా -
పంచశరజనకసేవకపాపహారపద్మచరణ॥ పాహి॥

సరసురవరవినుతవిలాస - నిరుపమాన - తిరునల్లికేశిపురవరవాస -
మురళీగానవినోదమోదితసహితభేదరహిత॥ పాహి॥

ఉ। ఓజగదీశనీపదము లోలిమదిన్నెర నమ్మినానురా।
నేవపవపుత్రతంత్రతెప నీమములన్నెరుగ గండమునుండి నన్ను।
గాజలభక్తివచ్చెల తిరంచుణసేయుము సంతతంబుగం।
గాజనకాహరీసుగుణ కంధకృపానిధి పార్థసారథీ॥

కీర్తన, ఖమాచిరాగము - ఆదితాళము.

పల్లవి.

మామవమరకతనిభదేహా - మనసిజహతనుత॥ మామ॥

అనుపల్లవి.

తామరసభవప్రముఖపూజితపా - దారవిందగిరిధరపరమపురుష॥మామ॥

చరణములు.

కపటహృదయజన భుజగసమితి వరగరుడా - దేవా

కాలభయపరిహరణమంగళ కరనామా -
చపలదశశత నిభకనకవసనని - శాచరాళిమదహరణ భవతరణ॥ మా॥
ప్రవిమలసుచరిత సురుచిరసవమృదుభాషా - దేవా
భాగవతవర హృదయసీరజ సప్తాశ్వా -
పవనతనయధ్వజ ప్రియసఖనిర్మల బాలచంద్రసమ నిటలమురహరణ॥
గరుడగమన యదుకులతిలక విజితకామా - దేవా
కంజదళనిభ విలోచనసౌ భద్రాకారా -
వనసుపిజపరిహసితచరణతిరు - వల్లికేశవాసనుగుణభూషణ॥ మామ॥

ఉ॥ అయ్యామొనన్నువంటి చపలాత్ముని కష్టునిదుష్టచిత్తునిన్ ।
నెయ్యుడగానసైన నినుకింతియు నాపయిబూని కంగృపన్ ।
జయ్యనినాయభీష్టముల చక్కగ నిప్పుడురుక్మిణీవరా ।
కయ్యములేలనాసుగుణ కింధికృపానిధి పార్థసారథీ॥

కీర్తన, రీతిగౌళరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

మనవినివినుమా-నేజేయు-మనవినివినుమా-నాపైని-మంచినావా ప్రేమా॥

అనుపల్లవి.

ఆనయమునీపదాంబుజంబుల - వినయమునను - మనమునపూజసల్పెద॥

చరణములు.

కరుణానిధిగాదా - నాడెందము - పరికింపగలేదా -
మొరవినదా సదా నాశోవాదా - మునైరికరధృత మురళిశౌరినా॥ మ
నెపమెన్నగనౌనా నేనీయెడ - నపగాథినైనా -
ఇపుడునాదుభవముల్ - హరించినన్నేలవదేల గోపాలబాలనా॥ మన॥
నిజదాసుడగాన - నీమదికృప - నిలుపవేమింతైనా -
తడబిడిసేయగన్యాయమా - తగువేల తెగువనా - కగువరములనిమ్మా॥
పగవాడనుగారా - అల్లికేణి - పట్టణసంచారా -
నగధరపార్థసారథినినీ - నగుమొగ - మునుగనగమదిగోరెద॥ మన

ఉ॥ మందరధీరనీవిటుల - మాపుసురేపని - ప్రొద్దుబుచ్చగా ।
నెందుకు - నాదుకోరికెల - నిచ్చెదనివ్వనటంచుఘట్టిగా ।
డెందమునందుప్రేమను గదించియెయంబున - దాసుతోడబ ।
ల్కందగునోహరీ - సుగుణ - కంథికృపానిధి - పార్థసారథీ॥

కీర్తన, అపహూపరాగము - ఏకతాళము.

పల్లవి.

మాపురేపనిజరుపనీకు - మర్యాదగాదుశౌరీ॥ మాపు॥

అనుపల్లవి.

నీపదాంబుజంబులెదికగని - నెరనమ్మితినిక నన్రోచుటకు॥ మాపు॥

చరణములు.

చిన్నకృష్ణనే నెకన్నతండ్రివని - చెన్నుమీరగనాచిత్తమునందున -
నెన్నినిన్ను గొల్చుచున్ననాభవము - లన్నిమాన్పి నన్నాదరించుటకు॥
తొల్లినీదుభక్తులెల్లనిర్మలంగా - నుల్లమందునినుంచిపూజనేయ -
కొల్లగానువారికోర్కెలిచ్చినట్టి - నల్లనయ్యనిపునామనోర్కెలివ్వ॥ మా
జారచోరనీకుశరణంబటన్న - వారిపై నితప్పనకాపాడింపనే -
వ్వారలైనమదివాంచించెపుదురే - వారిజాక్షుతిరువల్లికేశవాస॥ మాపు

ఉ॥ బాలురతల్లితండ్రులుకృపంబహుముచ్చటమీరవారికే - ।
గేలనుగల్లిముద్దిడెదుకై వడినన్నిటుశోకవార్ధిలో ।
గూలగజేసిచవ్వుచుసుగుల్కుచునుండెదవోసమ్ముగ్రోపగా ।
కాలమిదేహరీసుగుణకంథకృపానిధిపార్థసారథీ॥

కీర్తన, ముఖారిరాగము - ఆదితాళము.

పల్లవి.

నీచిత్తమునాభాగ్యము - నీవాడనై తినిసత్యము॥ నీచిత్తము॥

అనుపల్లవి.

మోచింపగాపనియేమియిక - మరిగాదివాహానారూఢవిను॥ నీచిత్తము॥

చరణములు.

వేణుగానలోలవిధృతమంధరా - స్మరసుందరా - సుందరకంధరా -
తానుగానెఫలింపనిఫలంబును - దండతాడనముసేయనానకో॥ నీచిత్త॥
దీనలోకావనుడనివింటిని - శరణంటిని - తనయుడంటిని -
లేనిపోనితప్పులనుదినంబునా - పైనినెన్న నీకుభావ్యమానకో॥నీచిత్తము॥
ఈశనిన్ను బొగడనెంతవాడను - నినువీడను - నొరులవేడను -
భాసురాంగతిరువల్లికేణిని - వాసనావెతలనీవెరుంగవే॥ నీచిత్తము॥

మంగళము, అమీర్కల్యాణిరాగము - రూపకతాళము.

పల్లవి.

మంగళప్రదాయక మంగళదేవతానాయక॥ మంగ॥

అనుపల్లవి.

మంగళకరచరితాస్వ - మంగళాంరమణవినుత॥ మంగ॥

చరణములు.


వారిజదళనిభలోచన - వారిధిగర్వవిమోచన -
వారణక్లేశదుఃఖని - వారణసుగుణఖని -
వారిజసంభవముఖబృందారక - వందితపదయుగ -
పారిజాతహరణాప - ద్బాంధవమాధవమామవ॥ మంగళం॥
మదద్వైత్యచముని గ్రహ - మాయామానుషవిగ్రహ -
మార్తాండసహస్రతేజ - మర్దితరిపురాజ ।
బుధజనగణపరితోషక - పుండరీకమునిపోషక -
మదజనకశాలిహోత్ర - మహామునిస్తోత్రపాత్ర॥ మంగ॥
తాపసరక్షణప్రశస్థ - ధనుసుదర్శనధృతహస్త -
కాపురుషసమూహభేద - కనకవల్లీనాథ -
పాపకమలభాస్కరపద - పల్లవపీరరాఘవ -
రూపవిజితమన్మథభవ - రోగవైద్యవేదవేద్య॥ మంగ॥

షష్ఠాషకీర్తన, బ్యాంమువర్ణమట్టు - శంకరాభరణరాగము - ఆది.
పల్లవి, గాడ్సేవుమియె రెండె వర్ఘనత్త పాపినానవ్వేవ్హార్ - యూ -
అనుపల్లవి, నీడ్డాడ్ మైండైౖ సింస్నులెవర్లీవు మిలాంగ్ సింసు॥ గాడ్సే॥
చరణము. దీనబంధుతుంబినా దిక్కెవరినింగాన -
హేనుమాడిడనన్ను యీశ్వరాబిరాన -
నానిలత్తియిన్నైవిడనంటు ప్రోటల్ మి -
శ్రీనాయకసుదర్శన చిత్తపేటి ఆత్మైౖటి॥ గాడ్సే॥

ద్విభాషకీర్తన, పున్నాగవరాళిరాగము - ఆదితాళము.

నోపియరైౖడి యన్ సార్ -
నీపరనుకైౖయూయి అయికెంపూరివు -
నేరునకింగినియూన్ మైపోవు॥ నోపి॥
సుదర్శనధరుడవు నీవు - సుదర్శనదాసుడను నేను -
తదియిదు కాపాట్టువామెన్రు -
యున్నైౖయూయునంబినే నైౖలాడ్ పుల్లి॥ నోపి॥

గీ॥ భక్తిపీపార్థసారథి పంచరత్నములను।
జదివినవినినయూ పురుషులకును।
నున్నతోన్నతమైన సాయుజ్యపదవి।
నంతమునవిచ్చు రుక్మిణీ కాంతవిభుడు॥


రసారథి పంచరత్నములు.
సంపూర్ణము.

ఈ గ్రంధము.
చెన్నపట్టణమున చాకలపేట యందుండు
పల్లి ... త్యాగరాయసెట్టిగారి
శ్రీ ... ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.
౧౮౯౯ సం.

10979